ANDHRA PRABHA

8 APR 2020

## ఆన్‌లైన్ రీఛార్జ్ సేవలు ప్రారంభించిన స్కై విజన్

**యానాం, ప్రభన్యూస్ :** యానాం, పరిసర ప్రాంతాలలో స్కై విజన్ వినియోగదారులకు ఆన్‌లైన్ రీఛార్జ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సంస్థ అధినేత దంతులూరి వెంకటరాజు తెలిపారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లాక్‌డౌన్ కారణంగా ప్రజలు ఇళ్ల కే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లోనే ఉండి నచ్చిన టివి చానల్స్ ప్యాకేజీని సెలెక్ట్ చేసుకుని రీఛార్జ్ చేసుకునే విధంగా ఆన్ లైన్ డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. వివరాలకు 8801001111 ఈ నెంబర్ ని సంప్రదించాలన్నారు

## ఓల్డేజ్ హోమ్ ఆధ్వర్యంలో 20 వేల కాయకూరల కిట్లు పంపిణీ

**యానాం, ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజక వర్గంలో ఓల్డేజ్ హెూమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు మంగళవారం 20వేల మందికి ఉచితంగా కాయకూరల కిట్లును పంపిణీ చేశారు. మహ్మారి కరోనా వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న నేపథ్యంలో భారతదేశంలో వ్యాప్తి చెందకుండా నియంత్రించే చర్యల్లో భాగం గా ప్రధాని మోడీ ప్రకటించిన లాక్‌డౌన్‌తో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ మేరకు ఓల్డ్ ఏజ్ హెూమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా యానాంలోని ప్రతి ఇంటికి కాయకూరలు కిట్లును మంత్రి మల్లాడి పంపిణీ చేశారు.

PRAJA SAKTHI

8 APR 2020

యానాం : స్వచ్ఛంద సేవాసంస్థ ఓల్డేజ్ హోమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు 20వేల కుటుంబాలకు ఇంటింటికీ కూరగాయల కిట్లను పంపిణీ చేశారు. యానాం పోలీస్ సిబ్బందికి యానాం స్పెషల్ ఎస్‌పి ఎస్.కృష్ణరాయబాబు శానిటైజర్లను అందించారు. ఒక్కొక్కరికి 2 బాటిల్ల చొప్పున 200 మందికి అందించారు. ఎస్‌పి భక్తవత్సలం, సిఐ శివగణేష్ పాల్గొన్నారు.

ANDHRA JYOTHI

8 APR 2020

## చెక్‌పోస్టుల పరిశీలన

యానాం, ఏప్రిల్ 7: చెక్‌పోస్టులను పరిపాలనాధికారి శివ రాజ్‌మీనా, ఎస్పీ భక్తవత్సలన్, నల్లం కృష్ణరాయబాబు, సీఐ గూటం శివగణేష్, నోడల్ అధికారి సత్యనారాయణ పరిశీలించారు. గురుదత్త బ్రాహ్మణ సేవాసమితి పేదలకు కిరాణా సరుకులు పంపిణీ చేసింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ భక్తవత్సనల్ సిబ్బందికి శానిటైజర్లు అందజేశారు.